జర్నలిస్ట్ నిఘా

# విద్యార్థులకు సామాజిక బాధ్యతను నేర్పించాల్సిన బాధ్యత అధ్యాపకులదే

## ఏపిపిఎస్‌సి ఛైర్మన్ ప్రొ.పి.ఉదయభాస్కర్



ప్రొ.పి.ఉదయభాస్కర్, ఛైర్మన్, ఏపిపిఎస్‌సి



ప్రొ.ఎస్.రామకృష్ణారావు, ఇన్‌ఛార్జి ఉపకులపతి

కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): అధ్యాపకులు కేవలం ఇంజనీరింగ్ పాఠ్యాంశాలను నేర్పించడమే కాకుండా సామాజిక బాధ్యతను నేర్పించాలని ఏపిపిఎస్‌సి ఛైర్మన్ ప్రొ.పి.ఉదయభాస్కర్ సూచించారు. జెఎన్‌టియుకెలో ఇంజనీరింగ్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కాకినాడ (ఎకోశాక్) ఆధ్వర్యంలో బీటెక్, బి.ఫార్మశీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపిపిఎస్‌సి ఛైర్మన్ ప్రొ.పి.ఉదయభాస్కర్ విచ్చేయగా, ప్రత్యేక అతిథిగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణా రావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు, ఎకోశాక్ జనరల్ సెక్రటరీ ప్రొ.పి.సుబ్బారావు హాజరు కాగా ఎకోశాక్ ప్రెసిడెంట్ ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొ.పి.ఉదయభాస్కర్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కనీస నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని, నైపుణ్యాల కొరతతో ఉన్నవారికి ఉద్యోగావకాశాలు దూరమవుతాయ న్నారు. ఎవరికి వారే తమ లోపాలను సరిదిద్దుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. నాస్కామ్ సర్వేలో అనేక మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలు లేవని ప్రకటించారని, విద్యార్థులు ముందుగా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని కోరారు. గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు 70శాతం మంది ఇంజనీర్లే దరఖాస్తు చేస్తున్నార ని, సామాజిక బాధ్యత కలిగి, సేవ చేసే తత్వం కలిగిన వారే ప్రభుత్వ ఉద్యోగాలకు రావాలని, వారికే సమాజాన్ని మార్చే అవకాశం ఎంతో ఉంటుందన్నారు. జెఎన్‌టియులో చదివే విద్యార్థులలో 20-30శాతం మంది వినూత్నమైన నైపుణ్యాలు కలిగి ఉంటారని, తమను తాము నిరూపించుకుని సంఘానికి మేలు చేసేలా ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థులు వ్యక్తపరిచిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ ఇంజనీరిం గ్ కళాశాలల్లో అధ్యాపకుల కొరత ఎక్కువగా ఉందని, ఆన్‌లైన్ ద్వారానే నేర్చుకోగల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. దేశభక్తి కలిగి చేసే పనిపై ఆసక్తి, శ్రద్ధ, నిబద్ధత కలిగి తమ లక్ష్యాన్ని చేరుకునేలా శ్రమించాలన్నారు. చదువుకున్న విద్యాసంస్థను మరువకూడదని, దానిలో ఉన్న లోపాలను ఎత్తి చూపకూడదని, ఎవరికి వారే ఆ లోపాలను సరి దిద్దే మార్గాలను అన్వేషించాలన్నారు. ప్రతీ విద్యార్థి ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, క్రీడా విభాగాలను ఎంపిక చేసుకుని నిరూపించుకోగలిగితే వారికి అదనంగా 2 క్రెడిట్స్ కేటాయిస్తామన్నారు. అలాగే ఇంజనీరింగ్ సిలబ స్‌ను ప్రస్తుత కాలానుగుణంగా ఉపయోగపడేలా మార్చేలా ప్రయత్నాలు చేస్తామని, కొత్త సాఫ్ట్‌వేర్‌లను వినియోగిస్తామన్నారు. పలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే పెట్రోలియం, ఫార్మశీ కోర్సులను ఇంక నూ మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎకోశాక్ సభ్యులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.